

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

శుక్రవారం 16-11-2026 పేజీలు : 16

రైతుల సమస్యలు, సంక్షేమంపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం

▶ మెదినిపూర్ రైతు వేదిక నుంచి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్..

కుకునూరుపల్లి, నవంబర్ 09, విజన్ ఆంధ్ర : రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి నిర్వహించిన రైతులతో సమావేశాన్ని సోమవారం మెదినిపూర్ రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. హకింపేట--కొడంగల్ వేదికగా మధ్యాహ్నం 4 గంటలకు నిర్వహించిన ఈ సమావేశంలో

10 పేజీలో...

అనుమతులు లేకుండానే అమ్మకాలా?

➔కొనుగోలుదారుల భవిష్యత్తుతో చెలగాటమా?

➔మల్కాపూర్‌లో రెండు ప్రైవేట్ వెంచర్ల ఇష్టారాజ్యం..

➔నిబంధనలు ఉల్లంఘిస్తున్నా పట్టించుకోని అధికారులు!

➔ప్రాథమిక అనుమతులతోనే ప్లాట్ల విక్రయాలు.. దాదాపు 50 శాతం అమ్మకాలు జరిగినట్లు ఆరోపణలు!

➔అనుమతి లేకుండానే ప్రహరీ గోడ నిర్మాణం.. రైతుల వ్యవసాయ భూములకు ముప్పు!

➔రెండు నోటీసులకే పరిమితమైన పంచాయతీ కార్యదర్శి..

➔మూడో నోటీసు జారీ చేయకపోవడంపై అనుమానాలు!

➔ప్రజావాణిలో ఫిర్యాదులు.. పత్రికల్లో కథనాలు..

➔ అయినా అధికారుల చర్యలు శూన్యం!

➔ ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లా? వెంచర్ యజమానుల పలుకుబడా? జిల్లా కలెక్టర్ స్పందించాలి!



కొండాపూర్ విజన్ ఆంధ్ర (నవంబర్ 9) : ప్రజల కష్టార్జిత సొమ్ముతో ప్లాట్లు కొనుగోలు చేసే సామాన్యుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారా? నిబంధనలు పాటించాల్సిన ప్రైవేట్ వెంచర్ యజమానులు అనుమతుల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? ఫిర్యాదులు చేసినా.. పత్రికల్లో కథనాలు ప్రచురించినా.. ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు మాత్రం కనిపించడం లేదు. దీంతో కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో రెండు ప్రైవేట్ వెంచర్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.



7 పేజీలో...

రూ.2 లక్షల లంచం తీసుకంటూ.. ఏసీబీకి చిక్కిన ఎస్సై



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 9(విజన్ ఆంధ్ర బ్యూరో): కీసర పోలీస్ స్టేషన్‌లో నమోదైన భూ మోసం, 498ఏ కేసుల్లో నిందితుడిగా ఉన్న ఒక వ్యక్తి వద్ద ఈ కేసుల్లో చార్జ్‌షీట్లు దాఖలు చేసేందుకు రూ. 2 లక్షలు ఇవ్వాలని ఎస్ఐ శ్రీనివాస్ డిమాండ్ చేశారని ఆరోపించారు. ఎస్ఐ వేధింపులు తాళలేక.. ఏసీబీ అధికారులను ఆశ్రయించిన బాధితుడు. పథకం ప్రకారం.. కీసరలోని శిల్పా లేఔట్‌లో రూ. 2 లక్షల లంచం తీసుకుంటుండగా ఎస్ఐ శ్రీనివాస్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

దొంగల ఆట కట్టించిన పోలీసులు

▶ ఇద్దరు నిందితుల అరెస్ట్, సొత్తు స్వాధీనం!

▶ సారంగాపూర్ పీఎస్ పరిధిలో రెండు దొంగతనాల కేసులు ఛేదించిన పోలీసులు..

▶ బైక్, వెండి-ఇత్తడి వస్తువులు స్వాధీనం.

8 పేజీలో...

అగ్నికి ఆహుతైన బైక్ మెకానిక్ దుకాణం

-మంటల్లో పూర్తిగా దగ్ధమైన షాప్..



- ఫైర్ ఇంజన్‌తో మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది

2 పేజీలో...

రోడ్డు ప్రమాదంలో తండ్రీ, కూతురు మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలి



5 పేజీలో...

కేటీఆర్, హరీష్ రావుకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన గొట్టిముక్కల వెంగళరావు



కూకట్ పల్లి విజన్ ఆంధ్ర నవంబర్ 10: దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి టి. హరీష్ రావును వారి నివాసాల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వెంగళరావుతో పాటు యువనేత డాక్టర్ జి. విశ్వతేజ రావు కూడా పాల్గొని కేటీఆర్, హరీష్ రావులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో జరగాలని ఆకాంక్షించారు.

ఘనంగా దీపావళి

నాగర్ కర్నూల్ జిల్లా (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) నవంబర్ 9,తెలకపల్లి మండలంలో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు ఇళ్లల్లో నోములు, దుకాణాల్లో లక్ష్మీ పూజలు చేశారు ఈ సందర్భంగా మట్టి ప్రమిదలతో దీపాలు విద్యుత్తు లైట్లు పూల మాలలతో శోభాయ మానంగా అలంకరించారు, అదేవిధంగా బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు, దీపావళిని సంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో సందడి చేశారు మిఠాయిలు పంచుకున్నారు



వేడుకల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అగ్నికి ఆహుతైన బైక్ మెకానిక్ దుకాణం

–మంటల్లో పూర్తిగా దగ్ధమైన షాప్..

- ఫైర్ ఇంజన్‌తో మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది

కుకునూరుపల్లి, నవంబర్ 09, విజన్ ఆంధ్ర: కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం ఉదయం బైక్ మెకానిక్ షాప్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన బోనగిరి చందు గత ఐదేళ్లుగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో బైక్ మెకానిక్ షాప్ నడుపుతూ, జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. సోమవారం ఉదయం మార్నింగ్ వాకింగ్‌కు వెళ్తున్న కొందరు షాప్ నుంచి పొగలు రావడాన్ని గమనించి వెంటనే షాప్ యజమాని చందుకు సమాచారం అందించారు. అలాగే కుకునూరుపల్లి పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో ఘటనాస్థలికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే షాపులో మంటలు వ్యాపించి దుకాణం పూర్తిగా దగ్ధమైంది. షాపులోని మెకానిక్ సామాగ్రి,



ఇతర వస్తువులన్నీ మంటలకు ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో బాధితుడు చందుకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

వెంకటకిష్టాపూర్‌లో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు

లబ్ధిదారుల ఇంట్లో దీపావళి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

చౌటకూర్ నవంబర్ 09 (విజన్ ఆంధ్ర):– చౌటకూర్ మండలం వెంకటకిష్టాపూర్ గ్రామంలో ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులు మినుపూరి బుజ్జమ్మ, సంజీవులు దంపతుల ఇంట్లో నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని పండుగ సంబరాలు జరుపుకున్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మించుకున్న ఇంట్లో దీపావళి వేడుకలు నిర్వహించడం ద్వారా లబ్ధిదారుల కుటుంబంలో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వేడుకల్లో



పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడపట్ల గణేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందోల్ శేఖర్, వార్డు సభ్యులు పల్లె భాస్కర్, చాకలి వెంకటేశం, మాజీ సర్పంచ్ స్వరూప శ్రీనివాస్, సారా ప్రకాష్, చిద్రుప్ప పాండు, తలారి శ్రీనివాస్, ఈర్ల శ్రీనివాస్, అశోక్, హరిజన్ కృష్ణతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ పోరాట దీక్షకు సీపీఎం సంపూర్ణ మద్దతు

= రైతుకు పట్టా చేసేవరకు పోరాటం ఆగదు

= రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

= బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

= సీపీఎం జిల్లా నాయకులు పెరుమాండ్ల అంజయ్య



ఇబ్రహీంపట్నం, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): భూమికి పట్టా కల్పించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మన్నగూడ గ్రామానికి చెందిన నిరుపేద రైతులు తేరటి పుణ్యాలు, నిర్మల కుటుంబ సభ్యులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. యాచారం మండలం తులేఖుర్దు రెవెన్యూ పరిధిలోని ధర్మన్నగూడ గ్రామ పంచాయతీ వద్ద బాధిత కుటుంబాలు చేపట్టిన దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పెరుమాండ్ల అంజయ్య బాధితులకు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....సర్వే నంబర్ 167లోని 3 ఎకరాల 20 గుంటల భూమిని బాధిత కుటుంబాలకు పట్టా చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 40 ఏళ్ల క్రితమే డబ్బులు తీసుకుని అగ్రిమెంట్ రాసి, డాక్యుమెంట్ నంబర్ 1277/1992 ద్వారా ఒప్పంద పత్రం ఇచ్చి పట్టా చేస్తానని నమ్మించిన ఆకుల కోటయ్య ప్రస్తుతం మాట తప్పడం అన్యాయమని విమర్శించారు. ఇన్నేళ్లుగా పట్టా చేస్తానంటూ కాలయాపన చేస్తూ, తాజాగా తన కుమారుడు ఆకుల శ్రీనివాస్‌కు జీపీఏ చేయించి నిరుపేదల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు.

బాధితులకు న్యాయం జరిగే వరకు సీపీఎం అండగా ఉంటుందని, భూమికి పట్టా కల్పించే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఆకుల కోటయ్య వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. అప్పట్లో తమ సమక్షంలోనే భూమికి సంబంధించిన ఒప్పందం జరిగిందని, ఒప్పంద పత్రంపై తాము సంతకాలు కూడా చేశామని తెలిపారు. ఇప్పుడు మాట మార్చడం సరికాదని పేర్కొంటూ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ దీక్షలకు సీపీఎం మండల కమిటీ సభ్యులు మండల బాల్‌రాజ్ అధ్యక్షత వహించగా, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మండల బాలరాజ్, మాజీ వైస్ ఎంపీపీ ముక్కెర శ్రీమన్నారాయణ, సీపీఎం గ్రామ కార్యదర్శులు పెరుమాండ్ల రమేష్, మండల గోపాలకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ గౌర రాజు, మాజీ ఉపసర్పంచ్ పాండు చారి, బీజేవైఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పుప్పాల శాంతికుమార్, బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పుప్పాల అనిల్, ధర్మన్నగూడ భూ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు బండ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బాధిత కుటుంబాలకు మద్దతు తెలిపారు.



ఆదివాసీ సోదరులతో కలిసి దండారి వేడుకల్లో పాల్గొని సందడి చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 8: ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే దండారి ఉత్సవాలు ఆదిలాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని ఆదివాసీ సోదరులతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా దండారి ఉత్సవాల ప్రత్యేకతను, ఆదివాసీ సంప్రదాయాల గొప్పతనాన్ని ఆయన ఆసక్తిగా తిలకించారు. సంప్రదాయ నృత్యాలు, ఆటపాటలతో ఉత్సవ ప్రాంగణాలు సందడిగా మారగా, ఆదివాసీ కళాకారులతో కలిసి వేడుకల్లో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. దండారి ఉత్సవాలు ఆదివాసీల జీవన విధానానికి, సంస్కృతికి, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలకు ప్రతిబింబమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు ఆదివాసీ సంస్కృతి, కళలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.





పెద్దంపల్లి గ్రామంలో సీఎం పుట్టినరోజు వేడుకలు..

రేగొండ, నవంబర్ 8 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పెద్ద0పల్లి గ్రామంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని పెద్ద0పల్లి గ్రామంలో కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరిలో ఉత్సాహం, ఆనందం వెల్లివిరిసింది. పెద్దపల్లి గ్రామానికి ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని గ్రామ సర్పంచ్ గడ్డే రఘు ఆనందం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ కాంగ్రెస్ కార్యకర్తలు ఫరూక్ చందు,అనిల్,శంకర్,విజేందర్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

పర్వతనగర్‌లో రూ.25 లక్షలతో నూతన డ్రైనేజీ పైప్‌లైన్

– పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 10:అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వతనగర్ వాసుల సౌకర్యార్థం సున్నం చెరువు పార్కు వద్ద రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గతంలో శంకుస్థాపనలు చేసి ప్రారంభించిన అభివృద్ధి పనులు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు



అవసరమైన కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కూడా ప్రభుత్వం సరైన నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ప్రజలకు ఎప్పుడైనా, ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు లింగాల అయిలయ్య, బాబా, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మల్లంపల్లిలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు అంబరాన్నంటిన సంబరాలు!

– ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం.. కాంగ్రెస్ శ్రేణుల భారీ సందడి

మల్లంపల్లి, నవంబర్ 8 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మల్లంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, పైడాగుల అశోక్ సూచనలతో కాంగ్రెస్ పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, స్థానిక పాలన బలోపేతానికి సర్పంచులకు నేరుగా నిధులు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలకు కృతజ్ఞతలు తెలుపుతూ మల్లంపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ల్యాద శ్యామ్ రావు, ములుగు పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.

ఈ నందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత ముందుకు సాగుతున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిన్నా, ఆయురారోగ్యాలతో ప్రజలకు సుదీర్ఘకాలం



సేవలందించాలని ఆకాంక్షించారు.

ఈ వేడుకల్లో మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, డైరెక్టర్లు, ఆత్మ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఎంపీ రఘునందన్ రావు పరామర్శ

కుకునూరుపల్లి, నవంబర్ 09, విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండల కేంద్రంలో బోనగిరి చందుకు చెందిన బైక్ మెకానిక్ షాప్ అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సోమవారం బాధితుడి వద్దకు వచ్చి చందు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటానని, జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ - 2026లో భాగంగా ఏఎస్డీడీ ఓటర్లకు మరో అవకాశం

రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సమావేశం



మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మరియు 75--జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (జు=నా) శ్రీమతి జె.ఎల్.బి. హరిప్రియ జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎస్ఐఆర్-2026 పురోగతిని సమీక్షించారు.

ఈ సమావేశానికి జడ్చర్ల, బాలానగర్, రాజాపూర్, నవాబ్‌పేట్, మిడ్జిల్ మండలాల తహసీల్దార్లు, జడ్చర్ల అదనపు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు ఉర్కొండ, రాజాపూర్, మిడ్జిల్, నవాబ్‌పేట్ మండలాల ఎంపీడీవోలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గారు మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం (ECI) ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏఎస్డీడీ (ూూణణ -- ూూఎంవత్, శాష్ట్రఅట్వన, ణమ్ఞు ఖఅన ణబజూశ్రీఅఖ్ఫవ) కేటగిరీల కింద గుర్తించబడిన కారణంగా పేర్లు చోటు చేసుకోని ఓటర్లకు, తగిన పరిశీలన అనంతరం తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ మేరకు ఏఎస్డీడీ జాబితాను మరోసారి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి, అర్హులైన ఓటర్లను గుర్తించి వారి వివరాలను పరిశీలించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బూత్ స్థాయి ఏజెంట్ల (దీూాం) ద్వారా సంబంధిత బూత్ స్థాయి అధికారులతో (దీూాం) సమన్వయం చేసుకుంటూ, అర్హులైన ఓటర్లు అవసరమైన పత్రాలతో క్లెయిమ్‌లు సమర్పించేలా సహకరించాలని కోరారు. అదేవిధంగా, ఈ అవకాశంపై ఎన్నికల అధికారులు మరియు రాజకీయ పార్టీలు తమ తమ స్థాయిల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరికి సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్ఐఆర్--2026లో భాగంగా అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార పురోగతిని, ఏఎస్డీడీ ఓటర్ల పునఃపరిశీలన ప్రక్రియను సమీక్షించారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించి, క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తుది ఓటర్ల జాబితాలో చోటు కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది.



భూపాలపల్లి నవంబర్ 09 (విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది... ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా.. కేకు,వృద్ధులకు పండ్లు, బెడ్‌షీట్లు, పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సేవా కార్యక్రమాల ద్వారా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు... మట్టెవాడ సురేష్, ఆలోత్ కిషోర్, అజ్మీరా వినోద్, ప్రవీణ్ బాబు, రాజు , మహేందర్ , వికాస్, విజయభాస్కర్, హరీష్, తదితరులు పాల్గొనడం జరిగింది...

బాలికల భద్రతే మనందరి బాధ్యత

- కోయిల్ కొండలో పోలీసుల అవగాహన సదస్సు



కోయిల్ కొండ, నవంబర్ 09 (విజన్ ఆంధ్ర) : మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "ప్రజా భద్రత – పోలీసు బాధ్యత" కార్యక్రమంలో భాగంగా, జిల్లా ఎస్.పి. శ్రీమతి డి. జానకి IPS గారి ఆదేశానుసారం సోమవారం కోయిల్ కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రాస్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల భద్రతపై సామాజిక అవగాహన సదస్సు నిర్వహించారు. సురక్ష పోలీసు కళాబృందం, షీ టీమ్, మరియు (ూనుఖ) సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కోయిల్ కొండ ఎస్సై నాగరాజు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశలో చదువుపైనే పూర్తి దృష్టి పెట్టాలని, క్రమశిక్షణతో కూడిన జీవనమే మంచి భవిష్యత్తుకు పునాది అని హితవు పలికారు. టీనేజ్ వయసులో అనవసర ఆకర్షణలకు లోనై విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును చేజేతులా పాడుకోవద్దని బాల్య వివాహాల వల్ల బాలికల జీవితాలు దుర్భరమవుతాయని, అలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు.

??పోక్సో చట్టం ఉ గుడ్/బ్యాడ్ టచ్: విద్యార్థి దశలో పిల్లలు తెలుసుకోవాల్సిన గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి, 2012 పోక్సో చట్టం ప్రాముఖ్యతను వివరించారు.?సైబర్ భద్రత: సోషల్ మీడియా వాడకంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు, వీడియో కాల్స్, ఫోటోల పట్ల జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. ఆన్‌లైన్ వేధింపులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా 1930 / 112 నంబర్లకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.?ఆత్మరక్షణ మరియు ధైర్యం: బాలికలు ఎక్కడైనా సరే ఆత్మవిశ్వాసంతో మాట్లాడాలని, అవసరమైనప్పుడు నిస్సంకోచంగా ''నో'' చెప్పే ధైర్యం కలిగి ఉండాలని సూచించారు.మహిళలు బాలికలు ఎలాంటి ఆపదలోనైనా, ఇబ్బందుల్లోనైనా సంప్రదించాల్సిన ముఖ్యమైన నంబర్లను ఈ సందర్భంగా అందరికీ అందజేశారు:

??షీటీమ్ నంబర్: 8712659365 ??ూనుఖ (మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం) నంబర్: 8712680066?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నిర్మలాదేవి గారు, ఉపాధ్యాయులు, ూనుఖ టీమ్ ూూ× శ్రీమతి సక్రి బాయి, షీటీమ్ సభ్యులు అనురాధ (గ్రజ), పోలీసు కళాబృందం సభ్యులు డి. రాములు (ఎజ), బాల్‌రాజ్, అలాగే పాఠశాల విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తరోడా గ్రామంలో ఘనంగా అద్నాన్ హోటల్ ప్రారంభం

ముఖ్య అతిథిగా పాల్గొని హోటల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భోంస్లే నారాయణ్ రావు పటేల్



ముధోల్, నవంబర్ 09: విజన్ ఆంధ్ర నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోనితరోడా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అద్నాన్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హోటల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు భోంస్లే నారాయణ్ రావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై హోటల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా వ్యాపారం ప్రారంభించిన వారు ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తరోడా గ్రామ సర్పంచ్ ఆరిఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల గంగారెడ్డి, ప్రేమ్‌నాథ్ రెడ్డి, శంకర్ చంద్రే, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

తన స్వంత భూమి పట్టా పాసుబుక్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో వృద్ధురాలి ఫిర్యాదు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 9 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి గ్రామానికి చెందిన ఆవుదూత ఆలియాస్ పెట్టుగడి బాలవ్వ భర్త భూమయ్య అను వృద్ధురాలు తనకు సంబంధించిన గౌరవెల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 261సిలో నాలుగున్నర గుంటల భూమిని తన పేరున పట్టా చేసి పాసుబుక్ ఇవ్వడం లేదని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని సిద్దిపేట జిల్లా జిల్లా కలెక్టర్ కి సోమవారం రోజున ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది.ఈ సందర్భంగా బాలవ్వ మాట్లాడుతూ తన పేరున ఉన్న నాలుగున్నర గంటల భూమిని తనకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని కోరుతూ కోర్టు డిక్లరేషన్ జడ్జిమెంట్ కూడా వచ్చిందని అయిన అధికారులు గత కొన్ని నెలలుగా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని దింతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, మనోవేదనకు గురవుతున్నానని వృద్ధురాలు తెలిపింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు సంబంధించిన భూమి యొక్క పట్టా పాస్ బుక్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ని వృద్ధురాలు బాలవ్వ కోరుతుంది.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సింగరేణి జీఎం



భూపాలపల్లి నవంబర్ 09 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదినం సందర్భంగా సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎనుగు రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జీఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటి ఆఫీసర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

గోరి కొత్తపల్లిలో ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకలు

..ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు..



రేగొండ,నవంబర్ 09, (విజన్ ఆంధ్ర).. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను సోమవారంకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూదనబోయిన ఓంప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సూదనబోయిన ఓంప్రకాష్ మాట్లాడుతూఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో భూపాలపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని
గండ్ర సత్యనారాయణ రావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఓంప్రకాష్ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.మండల కేంద్రంలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి.
ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గోరి మండల
సర్పంచులు, ఉప సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్ సభ్యులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, చీఖ×, ×చీఖజ, అన్ని అనుబంధ సంఘాలు, యూనియన్లు, యువజన సంఘం సభ్యులు, టీఆ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రీ, కూతురు మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 9 : సిద్దిపేట–హుస్నాబాద్ ప్రధాన రహదారిపై సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతురు మృతి చెందడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి శ్రీకాంత్ (33), ఆయన కుమార్తె మహాన్వి (9) రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని మంత్రి పేర్కొన్నారు.పండుగ వేళ కుటుంబంతో సంతోషంగా గడపాల్సిన సమయంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం తీరని విషాదమని,వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీకాంత్ భార్య స్వాతికి మెరుగైన వైద్యం అందించాలని,ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాలుడు శ్రీహాన్ క్షేమంగా ఉండాలని కోరుకున్నారు.మృతుల కుటుంబానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి కోరారు.రోడ్డు ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని మంత్రి సూచించారు.

'ప్రజా ప్రభుత్వంతోనే సొంతింటి కల సాకారం'

- ఇందిరమ్మ ఇండ్లలో దీపావళి సంబరాలు



రామకృష్ణాపూర్, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సొంతింటి కలను సాకారం
చేస్తూ,పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని మంచిర్యాల డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఐదో వార్డు అమరవాది కౌన్సిలర్ దాముక శిరీష – రమేష్,తొమ్మిదో వార్డు కౌన్సిలర్ భీమా మల్లేష్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగ సందర్భంగా వెలుగులు నింపుతూ సంబరాలు జరిపారు. కాగా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన వంద ఇళ్లకు గాను 25 ఇల్లు పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉన్నామని పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్,కూతురు ప్రభాకర్,మాజీ అధ్యక్షుడు పల్లె రాజు,అధికార ప్రతినిధి మొట్ట సుధాకర్,బత్తుల వేణు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ మహాలక్ష్మీ పూజ మహోత్సవం



ముధోల్:09నవంబర్:విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన ముధోల్ తో పాటు ఆయా గ్రామాల్లో శ్రీ మహాలక్ష్మి పూజ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పండుగకు ముందుగా లక్ష్మీ పూజను జరుపుకోవడం ఆనవా యితీగా వస్తుంది.రాత్రి సమయంలో వ్యాపారస్తులు తమ తమ షాపుల్లో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య లక్ష్మీ అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణా కటాక్షంతో వ్యాపారంలో లాభాలు రావాలని వేడుకున్నారు.అదేవిధంగా ఇళ్లల్లో సైతం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో పాటు పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారికి తీర్థ ప్రసాదాలతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. దుకాణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వ్యాపార సముదాయం ముందు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పణకు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



భూపాలపల్లి నవంబర్ 09 (విజన్ ఆంధ్ర) నవంబర్ 11, 12 తేదీల్లో కృష్ణాకాలనీ మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహణ సింగరేణి సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన పెన్షనర్ల సౌకర్యార్థం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (ణూజ) సమర్పణ కోసం ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. పెన్షనర్లు తమ పెన్షన్‌ను నిరంతరాయంగా పొందేందుకు అవసరమైన లైఫ్ సర్టిఫికెట్ ప్రక్రియను సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ క్యాంపులు 2026 నవంబర్ 11, 12 తేదీలలో కృష్ణాకాలనీ మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. డిజిటల్ విధానంలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించడం ద్వారా పెన్షనర్లు తమ ధ్రువీకరణ ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకోవచ్చని వివరించారు.ప్రతి సంవత్సరం పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించడం పెన్షన్ చెల్లింపుల కొనసాగింపునకు తప్పనిసరి అని, ఈ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ప
క్యాంపులకు హాజరయ్యే పెన్షనర్లు తప్పనిసరిగా తీసుకురావాల్సిన వివరాలు :

1. ఆధార్ కార్డు.
2. బ్యాంక్ పాస్‌బుక్.
3. పెన్షన్ పేమెంట్ ఆర్డర్ (ప్రాణా) నంబర్.
4. ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ ఫోన్.కావున భూపాలపల్లి ఏరియా పరిధిలోని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్లు పైన పేర్కొన్న పత్రాలతో నిర్ణీత తేదీల్లో ఈ క్యాంపులకు హాజరై తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జనరల్ మేనేజర్ శ్రీ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి కోరారు.

బాలసదన్ చిన్నారులతో దీపావళి వేడుకల్లో పాల్గొన్న సీపీ రష్మి పెరుమాళ్

- చిన్నారులకు మిఠాయిలు, నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ

- పిల్లల సమస్యలు, అవసరాలపై ఆరా



కుకునూరుపల్లి, నవంబర్ 09, విజన్ ఆంధ్ర: సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలోని నిశాంత్ ఆనంద బాలసదన్‌లో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ ఆదివారం చిన్నారులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీపీ.. మిఠాయిలు, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలతో కలిసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్న సీపీ.. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలసదన్ నిర్వాహకులు, ఇన్‌స్పెక్టర్ లతీఫ్, తొగుట సీఐ శ్రీను, కుకునూరుపల్లి ఎస్ఐ బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

- ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్.



భూపాలపల్లి నవంబర్ 09 (విజన్ ఆంధ్ర) జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారు ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుంచి మొత్తం 10 ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలకు నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. ఫిర్యాదుల వివరాలను తెలియజేస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు, మూడో వ్యక్తుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించి తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై చట్టపరిధిలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

అనుమతులు లేకుండానే అమ్మకాలా?

➔కొనుగోలుదారుల భవిష్యత్తుతో చెలగాటమా?

➔మల్కాపూర్‌లో రెండు ప్రైవేట్ వెంచర్ల ఇష్టారాజ్యం..

➔నిబంధనలు ఉల్లంఘిస్తున్నా పట్టించుకోని అధికారులు!

➔ప్రాథమిక అనుమతులతోనే ప్లాట్ల విక్రయాలు.. దాదాపు 50 శాతం అమ్మకాలు జరిగినట్లు ఆరోపణలు!

➔అనుమతి లేకుండానే ప్రహరీ గోడ నిర్మాణం.. రైతుల వ్యవసాయ భూములకు ముప్పు!

➔రెండు నోటీసులకే పరిమితమైన పంచాయతీ కార్యదర్శి..

➔మూడో నోటీసు జారీ చేయకపోవడంపై అనుమానాలు!

➔ప్రజావాణిలో ఫిర్యాదులు.. పత్రికల్లో కథనాలు.. ➔ అయినా అధికారుల చర్యలు శూన్యం!

➔ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లా? వెంచర్ యజమానుల పలుకుబడా? జిల్లా కలెక్టర్ స్పందించాలి!

కొండాపూర్ విజన్ ఆంధ్ర (నవంబర్ 9) : ప్రజల కష్టార్జిత సొమ్ముతో ప్లాట్లు కొనుగోలు చేసే సామాన్యుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారా? నిబంధనలు పాటించాల్సిన ప్రైవేట్ వెంచర్ యజమానులు అనుమతుల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? ఫిర్యాదులు చేసినా.. పత్రికల్లో కథనాలు ప్రచురించినా.. ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు మాత్రం కనిపించడం లేదు. దీంతో కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో రెండు ప్రైవేట్ వెంచర్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

ప్రాథమిక అనుమతులతోనే ప్లాట్ల విక్రయాలు!

మల్కాపూర్ గ్రామ శివారులోని రెండు ప్రైవేట్ వెంచర్లలో హెచ్ఎండీఏ నుంచి ప్రాథమిక అనుమతులు మాత్రమే ఉన్నప్పటికీ పూర్తిస్థాయి అనుమతులు రాకముందే పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. మరో వెంచర్‌లో బ్రోచర్లు సిద్ధం చేసి ప్లాట్ల విక్రయాలు చేపట్టగా ఇప్పటికే దాదాపు 50 శాతం ప్లాట్లు విక్రయించినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని అనుమతులు పొందకుండానే ప్లాట్లు విక్రయిస్తున్నట్లయితే రేపు కొనుగోలుదారులకు ఎదురయ్యే సమస్యలకు బాధ్యత ఎవరిది? వారి కష్టార్జిత సొమ్ముకు భరోసా ఎవరు ఇస్తారు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అనుమతి లేకుండానే ప్రహరీ గోడ నిర్మాణం!

మరో వెంచర్ చుట్టూ అవసరమైన అనుమతులు లేకుండానే ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి దాదాపు పూర్తి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. చుట్టుపక్కల రైతుల వ్యవసాయ భూములు ఉండటంతో ప్రహరీ గోడ నిర్మాణం వల్ల భవిష్యత్తులో రైతులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ అనుమతులు, స్థల హద్దులు, సంబంధిత నిబంధనలను పరిశీలించాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రెండు నోటీసులకే పరిమితమైన పంచాయతీ కార్యదర్శి!

వెంచర్లలో జరుగుతున్న నిర్మాణాలపై ఫిర్యాదులు అందడంతో పంచాయతీ కార్యదర్శి రెండు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయితే నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అలాంటప్పుడు తదుపరి చర్యలు ఎందుకు తీసుకోలేదు? మూడో నోటీసు ఎందుకు జారీ చేయలేదు? నిర్మాణాలను నిలిపివేసే అధికారం ఉన్నప్పటికీ ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? అన్న ప్రశ్నలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి. నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటే నిబంధనల ఉల్లంఘనలకు అడ్డుకట్ట పడుతుందా?

ప్రజావాణి ఫిర్యాదులు.. పత్రికా కథనాలు బేఖాతరు!

ఈ వ్యవహారంపై గతంలోనే వివిధ వార్తాపత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ అధికారుల్లో చలనం కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారుల వరకు విషయం తెలిసినా నిర్మాణ పనులు కొనసాగుతుండటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లా? అధికారుల నిర్లక్ష్యమా?

నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదు? వెంచర్ యజమానుల పలుకుబడికి అధికారులు తలొగ్గుతున్నారా? ప్రజాప్రతినిధుల నుంచి ఒత్తిళ్లు ఉన్నాయా? లేక అధికారుల నిర్లక్ష్యమే కారణమా? అన్న చర్చ స్థానికంగా జోరందుకుంది. ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు బహిరంగంగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించాలి!

మల్కాపూర్ గ్రామ శివారులోని రెండు వెంచర్లపై జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణకు ఆదేశించాలని గ్రామస్థులు కోరుతున్నారు. హెచ్ఎండీఏ నుంచి పొందిన అనుమతులు, పంచాయతీ అనుమతులు, ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ప్లాట్ల విక్రయాల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే వెంచర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అనుమతులు లేని నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఫిర్యాదులు అందినా చర్యలు తీసుకోని అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని కోరుతున్నారు. అనుమతులు లేకుండా ప్లాట్లు అమ్మితే కొనుగోలుదారుల పరిస్థితి ఏమిటి? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే మౌనం వహిస్తే సామాన్య ప్రజలకు న్యాయం చేసేది ఎవరు? ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం మేల్కొని చర్యలు తీసుకుంటుందా? లేక అక్రమాలపై ఆరోపణలు కొనసాగుతున్నా అధికారుల మౌనం ఇలాగే కొనసాగుతుందా? అన్నది వేచి చూడాల్సిందే!



తోటపల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు


హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో దీపావళి వేడుకల్లో భాగంగా గ్రామ సర్పంచ్ బంక లక్ష్మి ఏఎంసి వైస్ చైర్మన్ బంక చందు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఇండ్లలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకల్లో క్రాకర్స్ కాల్చి బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పది సంవత్సరాల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షలు ఇస్తున్నామన్నారు. అర్హత ఉన్న చాలా మంది ఉన్నప్పటికీ నియోజకవర్గంలో మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇప్పుడు 2000 ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు, మన గ్రామంలో అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా,గుట్టలు తవ్వి అక్రమంగా మట్టి తరలిస్తున్న పట్టించుకోరా

- మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా అక్రమంగా గుట్టలు తవ్వుతు మట్టిని తరలిస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి ప్రశ్నించారు. మట్టి తవ్వకాలపై సోమవారం రోజున ప్రజావాణిలో ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ఎకరాల కొద్దీ గుట్టలు తవ్వి మట్టినీ తరలించినారని,సంబంధిత అధికారులు చూచి చూడనట్లు వ్యవరించడంలో ఆంతర్యం ఏమీటని ప్రశ్నించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వర్గంలో మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ ఎందుకు వట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధి పనుల పేరిట గుట్టలు తవ్వి అక్రమంగా మట్టి తరలిస్తున్న మంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. మట్టిని తరలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమార్కులు లక్షల రూపాయలు జేబులు నింపుకుంటూరన్నారని ఆరోపించారు. గుట్టలు మాయం చేయడం వలన వన్య ప్రాణులు కూడా గ్రామాల్లోకి తరలి



వస్తున్నాయని,

ఉన్న చెట్లు మరియు బండరాయలు లేకుండా పోతున్నాయన్నారు. ఇప్పటికైన అధికారులు పట్టించుకొని అక్రమంగా గుట్టలు తవ్వి మట్టిని తరలిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆయిలేని గాల్ రెడ్డి,భూక్యా రాజు నాయక్, మాటూరి రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

భూపాలపల్లి నవంబర్ 09 (విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ...భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని, ఒకవైపు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, మరోవైపు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో



ముందుకు తీసుకెళ్తున్న ప్రజా నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడిగా గండ్ర సత్యనారాయణ రావు గారు ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. వారి నాయకత్వంలో భూపాలపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.....ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య పట్టణ అధ్యక్షుడు దాట్ల శీను దేవన్ వైస్ చైర్మన్ అంబాల శీను జిల్లా ఉపాధ్యక్షుడు భువన సుందర్ లక్ష్మి, శ్రీహరి, కౌన్సిలర్లు బొడ్డు అశోక్, బాడితల స్వామి, అరుణ్ రావు, పొన్నగంటి శీను, రాజు నాయక్, కురిమిళ్ళ శీను, మాకోటి ప్రభాకర్, కో ఆప్షన్ నెంబర్లు సజ్జనపు స్వామి ఆఫీస్ హైమాద్ రేణుక, పైడిపల్లి రమేష్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, బౌద్ధ విజయ్ రంజిత్ సురేష్ సంతోష్ యువజన కాంగ్రెస్, రజినీకాంత్ చీఖ× సురేష్, కిషోర్, వినోదు వినోదు, ప్రవీణ్ బాబు, మహేష్ రాజు,శశి, భాస్కర్, అఖిల్, మనీ, శ్రీకాంత్, నాగరాజు, రత్నాకర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో గ్రామపంచాయతీ పాలకవర్గం దీపావళి వేడుకలు

- దీపాలు వెలిగించి, స్వీట్లు పంచి సంబరాలు

జన్నారం, నవంబర్ 09 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాల కార్యక్రమంలో భాగంగా జన్నారం మండలంలోని ఇందిరమ్మ ఇళ్లలో కాంగ్రెస్ నాయకులు దీపావళి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఖానాపూ ర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదే శాల మేరకు పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమే ష్ గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి పొనకల్ గ్రామానికి చెందిన ఐలవేని సత్య నర్సయ్యల నివా సానికి వెళ్లి దీపాలు వెలిగించి, టపాసులు పేల్చి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలను ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవే రుస్తోందని, రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొం త ఇల్లు ఉండాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని నాయకులు తెలిపారు. దీపావళి పండుగ వెలుగులు ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించా రు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మది నాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అప్పాల జలపతి,పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా, వార్డు సభ్యులు మోసిన్ ఖాన్, దుమల్ల ప్రవీణ్, బందెల ప్రేమ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



దొంగల ఆట కట్టించిన పోలీసులు..

- ఇద్దరు నిందితుల అరెస్ట్, సొత్తు స్వాధీనం!

- సారంగాపూర్ పీఎస్ పరిధిలో రెండు దొంగతనాల కేసులు ఛేదించిన పోలీసులు..

- బైక్, వెండి-ఇత్తడి వస్తువులు స్వాధీనం.



సారంగాపూర్, నవంబర్ 09 విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన రెండు వేర్వేరు దొంగతనాల కేసులను స్థానిక పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి దొంగిలించిన సొత్తుతో పాటు ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గతేడాది నవంబర్ 06వ తేదీ రాత్రి సారంగాపూర్ మండలంలో రెండు చోట్ల దొంగతనాలు జరిగాయి.

– మొదటి ఘటన: సారంగాపూర్ పాత బస్టాండ్ ప్రాంత నివాసి కందూరి రాజమణి ఇంటి తాళాలు పగలగొట్టిన దుండగులు, ఇంట్లోని ఇత్తడి వస్తువులు, వెండి మొలతాడు, వెండి కుంకుమ భరణిని ఎత్తుకెళ్లారు. (Cr. No. 144/2026 U/s 331(4), 305(a) BNS)

– రెండో ఘటన: అదే రోజు రాత్రి జాం గ్రామానికి చెందిన మనుకల రాజేశ్వర్‌కు చెందిన 'పాషన్ ప్రో' (Passion Pro) బైక్‌ను కూడా గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. (Cr. No. 145/2026 U/s 305(b) BNS)

– నిందితుల గుర్తింపు మరియు అరెస్ట్:

ఈ రెండు కేసులను జిల్లా ఎస్పీ డా. జానకీ షర్మిల, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ పర్యవేక్షణలో సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి దర్యాప్తు వేగవంతం చేశారు. సాంకేతిక ఆధారాలు, నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ రోజు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

- A1 నిందితుడు: సుగేందర్ (వైఎస్ఆర్ కాలనీ, నిర్మల్)

- A2 నిందితుడు: గబ్బర్ సింగ్ రాథోడ్ (ఆదిలాబాద్)

స్వాధీనం చేసుకున్న సొత్తు:

నిందితుల నుంచి పోలీసులు కింది విలువైన వస్తువులను రికవర్ చేశారు:

– ఇత్తడి వస్తువులు, వెండి మొలతాడు, వెండి కుంకుమ భరణి (విలువ సుమారు రూ. 20,000)

– పాషన్ ప్రో బైక్ (విలువ సుమారు రూ. 55,000)

– అధికారుల అభినందనలు:

కేసును అత్యంత ప్రతిభావంతంగా చేధించి, నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన హెడ్ కానిస్టేబుల్ జమీ?, కానిస్టేబుళ్లు మాధవ్ మరియు రవిలను నిర్మల్ డీఎస్పీ్ శ్రీనివాస్ మరియు జిల్లా ఎస్పీ డా. జానకీ షర్మిల ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు తమ ఆస్తుల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారు సూచించారు.



బుగ్గ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మంచిర్యాల డీసీపీ

బెల్లంపల్లి, నవంబర్ 9 విజన్ ఆంధ్ర : మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ సోమవారం ఉదయం బెల్లంపల్లిలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు డీసీపీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేక కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా డీసీపీని శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు.

బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయంలో లడ్డూ ప్రసాదం విక్రయ హక్కులకు వేలం

బెల్లంపల్లి నవంబర్ 9 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామంలో కొలువైన ప్రసిద్ధ శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవస్థానంలో లడ్డూ ప్రసాదాల విక్రయ హక్కుల కోసం ఈ నెల 11న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆలయ ప్రాంగణంలో వేలం ప్రక్రియ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 2026 నవంబర్ 15 నుంచి 2027 మార్చి 31 వరకు లడ్డూ ప్రసాదాల విక్రయ హక్కులకు వేలం నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 5 వేల ముందస్తు డిపాజిట్ చెల్లించి, దేవస్థానం నిబంధనలకు అనుగుణంగా వేలంలో పాల్గొనాలని సూచించారు. ఆసక్తి గల వారు నిర్ణీత సమయానికి ఆలయానికి చేరుకోవాలని అధికారులు కోరారు.

సాగునీరు విడుదల చేయాలని తపాలాపూర్ రైతుల రాస్తారోకో

– ఇరువైపుల భారీగా నిలిచిపోయిన వాహనాలు

జన్నారం, నవంబర్ 09 (విజన్ ఆంధ్ర) : కడెం ప్రాజెక్టు నుండి చివరి ఆయకట్టు వరకు సాగునీటి ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జన్నారం మండలంలోని తపాలపూర్ గ్రామ రైతులు సోమ వారం రోజున అటవీశాఖ తనిఖీ కేంద్రం సమీపం లోని ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పంట చేతికొచ్చే సమయంలో కడెం ప్రాజెక్టు నుండి సాగునీటిని ఆపివేయడం వలన పంటలు ఎండి పోతున్నాయని,ఇప్పటికే అప్పులు చేసి పంట పె ట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమ యంలో నీరందకపోతే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తంచేశారు.కావున పంటలు ఎండిపో కుండా కడం ప్రాజెక్టు నుండి చివరి ఆయకట్టు వరకు సాగునీటిని విడుదల చేయాలని, లేనియెడ ల ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాస్తారోకో చేయడం వలన ప్రధాన రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సమాచారం అందుకున్న మంచిర్యా ల జిల్లా ఏసిపి ప్రకాష్ అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి వారిని



సముదాయించడంతో వారు రాస్తారోకో విరమించుకున్నారు.ఈ రాస్తారోకో లో కమ్మల విజయధర్మ, నైనాల తిరుపతి,సుశీల,గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నెల్లుట్లలో ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జట్టుకు ప్రథమ స్థానం

బెల్లంపల్లి నవంబర్ 9 విజన్ ఆంధ్ర: 70వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 సాఫ్ట్‌బాల్ కళాశాల క్రీడా పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. సికింద్రాబాద్‌లోని భవాన్స్ అరబిందో జూనియర్ కళాశాలలో ఈ పోటీలు నిర్వహించారు.

లీగ్ మ్యాచ్‌లలో ఆదిలాబాద్ జట్టు ఖమ్మంపై 4-2, కరీంనగర్‌పై 4-0, నల్గొండపై 6-0 స్కోరుతో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. నిజామాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 3-5 తేడాతో ఓటమి పాలైంది. సెమీఫైనల్‌లో వరంగల్ జట్టుపై 4-0 స్కోరుతో ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్ పోటీలో నిజామాబాద్ జట్టుతో తలపడి 4-0 స్కోరుతో విజయం సాధించి రాష్ట్రస్థాయి ఛాంపియన్‌గా నిలిచింది.

ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ అండర్-19 సెక్రటరీ బి. బాబురావు క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ పోటీలకు అల్లూరి వామన్, కోట యాదగిరి కోచ్‌లు, మేనేజర్లుగా వ్యవహరించారు.

ప్రజావాణి అర్జీకి స్పందన కరువు

- మిషన్ భగీరథ పైపులైన్ కోసం రెండోసారి వినతి

బెల్లంపల్లి, నవంబర్ 9 విజన్ ఆంధ్ర : ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించి నెలలు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఎంసీపీఐయూ పార్టీ నాయకులు మరోసారి అధికారులను ఆశ్రయించారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ మహేందర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎంసీపీఐయూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ.. గత ఆగస్టు 24, 2026న ఇదే సమస్యపై ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ణవీచీజూ24082600139 నంబరుతో నమోదైన దరఖాస్తును కూడా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కేవలం కాగితాలకే పరిమితమవుతోందని విమర్శించారు. అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా సమస్య పరిష్కారం కావడం లేదని పేర్కొన్నారు. ప్రజల చెంతకు పాలన అందిస్తామని చెబుతున్న ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుపై విచారణ జరిపి, 28వ వార్డులో మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే వార్డు ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ బెల్లంపల్లి మండల కార్యదర్శి తొగరి రాహుల్ పాల్గొన్నారు.





ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నర్సాపూర్ అసెంబ్లీకాంగ్రెస్

పార్టీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి బిక్షపతి

విజన్ ఆంధ్ర హత్నూర : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హత్నూర మండల పరిధిలోని మధుర గ్రామంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎంతో సంతోషకరమైన ఆయన తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన ఆకాంక్షించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఎన్నికల హామీలను ఒకటొకటిగా అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నాడు పేదలు రైతులు మహిళలు యువత సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కడెం ప్రాజెక్టు నుండి 700 క్యూసెక్కుల నీటి విడుదల

- రైతులు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



జన్నారం, నవంబర్ 09 (విజన్ ఆంధ్ర) : రైతుల పంట పొలాలకు నిరందించడానికి కడెం ప్రాజెక్టు నుండి శనివారం రోజున 700 క్యూ సెక్యుల నీటిని విడుదల చేసిన ట్లు రైతులు నీటిని వృధా చేయ కుండా పొదుపుగా వాడుకోవాలని ఖానాపూర్ ని యోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సూచిం చారు. కడెం చివరి ఆయకట్టు రైతుల పంట పొలా లకు నిరందక ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు, ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు ఉన్నతాధి కారులతో మాట్లాడి నీటి విడుదలకు చర్యలు తీసు కున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ రైతులకు సాగు నీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్య లు తీసుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎలినినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా ఉండడంతో నీటి కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. కొంత మంది కావాలని దీనిని రాజకీయం చేస్తున్నారని తెలిపా రు రైతులు ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడు కోవాలని సూచించారు.

రైతుల సమస్యలు, సంక్షేమంపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం

సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఇతర జిల్లా అధికారులతో కలిసి మేధినీపూర్ రైతు వేదిక నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, వ్యవసాయ రంగ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలు, సూచనలు, మార్గదర్శకాలను రైతులు తెలుసుకొని వాటిని ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూప రాణి, ఏడీఏ బాబు నాయక్, ఏవో గోవిందరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మధుమోహన్, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి ప్రజల ప్రాణాలకు విలువ లేదా?

- కొడంగల్‌కు రూ.2.35 కోట్ల పీహెచ్‌సీ.. మల్లంపల్లికి మాత్రం వైద్య సేవలు కరువేనా?

- మండల కేంద్రంలో ఆసుపత్రి లేకపోవడం పాలకుల నిర్లక్ష్యం కాదా?

- మల్లంపల్లికి పీహెచ్‌సీ మంజూరు చేయాలి.. ప్రభుత్వాన్ని నిలదీసిన లక్ష్మణ్ బాబు



మల్లంపల్లి, ములుగు: నవంబర్ 9 (విజన్ ఆంధ్ర):ఒకే రాష్ట్రం.. ఒకే ప్రభుత్వం.. కానీ అభివృద్ధి విషయంలో ప్రాంతాల మధ్య ఇంత వ్యత్యాసమా? కొడంగల్ నియోజకవర్గంలోని హాకింపేట గ్రామానికి రూ. 2.35 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించి ప్రారంభించిన ప్రభుత్వం, మల్లంపల్లి మండల ప్రజలకు మాత్రం కనీస ప్రాథమిక వైద్య సదుపాయం ఎందుకు కల్పించడం లేదని బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మణ్ బాబు తీవ్రంగా ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశంలోనూ ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రభుత్వాన్ని నిలదీశారు.

మల్లంపల్లి మండలంగా ఏర్పడి చాలాకాలం గడుస్తున్నా, మండల కేంద్రంలో ఇప్పటికీ పూర్తిస్థాయి ప్రభుత్వ వైద్య సదుపాయం లేకపోవడం ప్రజలకు శాపంగా మారిందన్నారు. మండలం ఏర్పడినప్పుడు ప్రజల్లో ఎన్నో ఆశలు చిగురించాయని, తమ ప్రాంతంలోనే అన్ని ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయని భావించారని, కానీ నేటికీ కనీస వైద్య సదుపాయం అందకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

అనారోగ్యం వస్తే ఇతర ప్రాంతాలే దిక్కా?

మల్లంపల్లి మండల పరిధిలోని ప్రజలు చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా ఇతర ప్రాంతాల్లోని ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని లక్ష్మణ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అర్ధరాత్రి సమయంలో అత్యవసర వైద్య పరిస్థితులు ఎదురైతే రోగులను ఆసుపత్రులకు తరలించేందుకు కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు.

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు, పేద కుటుంబాలకు చెందిన రోగులు వైద్య సేవల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమయానికి వైద్యం అందకపోతే పరిస్థితులు విషమించే ప్రమాదం ఉందని, ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

హాకింపేటకు సాధ్యమైనప్పుడు మల్లంపల్లికి ఎందుకు సాధ్యం కాదు?

కొడంగల్ నియోజకవర్గంలోని హాకింపేటలో రూ. 2.35 కోట్లతో పీహెచ్‌సీ నిర్మించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 8న ప్రారంభించడం మంచి పరిణామమని లక్ష్మణ్ బాబు అన్నారు. అయితే మల్లంపల్లి ప్రజల ఆరోగ్య అవసరాలను ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు.

హాకింపేటకు వైద్య సదుపాయం కల్పించడం తప్పు కాదని, అదే విధంగా మల్లంపల్లి మండలానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి అనేది ఒక ప్రాంతానికే పరిమితం కాకూడదని, ప్రతి మండలంలోని పేద ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

మండలం పేరు ఉంది.. కార్యాలయాలు లేవు.. ఆసుపత్రి కూడా లేదా?

మల్లంపల్లి మండలంగా ఏర్పడినప్పటి నుంచి ప్రజలు అనేక మౌలిక సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు. మండల స్థాయి హోదా వచ్చినప్పటికీ, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సదుపాయాలు పూర్తిస్థాయిలో అందకపోవడం పాలకుల దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశమన్నారు.

ప్రజలకు అత్యవసరమైన వైద్యం విషయంలోనైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పీహెచ్‌సీ ఏర్పాటు చేయడం ద్వారా మండలంలోని అనేక గ్రామాల ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.

ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి

మల్లంపల్లి మండల కేంద్రంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని, అవసరమైన నిధులు కేటాయించాలని లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు. పీహెచ్‌సీ భవనంతో పాటు వైద్యులు, నర్సులు, అవసరమైన వైద్య సిబ్బంది, మందులు, పరీక్షల సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

ప్రజల ఆరోగ్యాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని, మల్లంపల్లి ప్రజలకు కూడా ఇతర ప్రాంతాల ప్రజలతో సమానంగా ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు.

మల్లంపల్లి ప్రజల గొంతుకగా నిలుస్తున్న ప్రశ్న ఒక్కటే.. కొడంగల్‌కు పీహెచ్‌సీ మంజూరు చేసిన ప్రభుత్వం మల్లంపల్లికి ఎప్పుడు మంజూరు చేస్తుంది? మండల ప్రజల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత ఎప్పుడు తీసుకుంటుంది? ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మల్లంపల్లికి పీహెచ్‌సీ మంజూరు చేయాలని లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.



ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

నూతన గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారుల కుటుంబాలతో పండుగ సంబరాలు

ముధోల్, నవంబర్ 09' విజన్ ఆంధ్ర: దీపావళి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పండుగ సంబరాలు జరుపుకున్నారు. ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆదేశాల మేరకు ముధోల్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహప్రవేశ వేడుకల్లో ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎస్.కె. నాజిమ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబాలకుదీపావళిశుభాకాంక్షలుతెలియజేశారు. వారికి నూతన వస్త్రాలు అందజేసి, కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూసిన కుటుంబాలకు నూతన గృహాలు అందడంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాయని అన్నారు.ప్రతి పేద కుటుంబం సొంతింటిలో సంతోషంగా పండుగలు జరుపుకోవాలన్నదే ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు విరజిమ్మడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె నాగేష్ యాదవ్, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం

--ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



లక్షేట్టిపేట, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర) పేదలకు అండగా ప్రభుత్వం ఉంటుందని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని వెంకట్రావ్ పేట్ పాఠశాల ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు. పేదలు, మధ్య తరగతి ప్రజలకు అండగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించే క్రమంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైన కూడా ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల పథకాలు అందిస్తుందని వివరించారు. అంతేకాకుండా విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పక్షాల అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనలో సంతోషంగా ఉన్నారని, ప్రజా పాలనకే ప్రజల మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దీపావళి కానుకలు..

లయన్స్ క్లబ్ సభ్యుల ఆప్యాయత!

- జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు జ్యూట్ బ్యాగులు, స్టీల్ టిఫిన్ బాక్సుల పంపిణీ

- పండుగ వేళ కార్మికుల ముఖాల్లో ఆనందం నింపిన సేవా కార్యక్రమం

- మిఠాయిలు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన లయన్స్ సభ్యులు



కుత్బుల్లాపూర్, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): పండుగలు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా సమాజానికి సేవలందించే వారి జీవితాల్లోనూ ఆనందాన్ని నింపాలనే సదుద్దేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్ నగర్, కూకట్‌పల్లి ఆధ్వర్యంలో దీపావళి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు జ్యూట్ బ్యాగులు, స్టీల్ టిఫిన్ బాక్సులతో పాటు మిఠాయిలను పంపిణీ చేశారు. ప్రతిరోజూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమించే పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ పండుగ వేళ వారికి కానుకలు అందజేయడం ద్వారా లయన్స్ క్లబ్ సభ్యులు తమ అభిమానం, ఆప్యాయతను చాటుకున్నారు. నిత్యం ప్రజారోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం కష్టపడే కార్మికులను గౌరవించుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు కాలనీ వాసులు పాల్గొని పారిశుధ్య కార్మికులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం కార్మికుల్లో సంతోషాన్ని నింపింది.

బియ్యం ధరల పెరుగుదల మతలబు

తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పేద మధ్య తరగతి ప్రజలు, బియ్యం పెరుగుదలను అరికట్టాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంది,

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రైతుకూలీ సంగం,

కుకునూరుపల్లి , అక్టోబర్ 09,విజన్ ఆంధ్ర : దసరా పండుగ సమీపిస్తుంది.. పల్లెల్లో పండుగ సందడి మొదలవుతోంది. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని ప్రజలు ఆశిస్తున్నారు. అయితే తెలంగాణలోని పంచాయతీ కారోబార్ల కుటుంబాల్లో మాత్రం ఉద్యోగ భద్రత పై ఆశలు చిగురిస్తున్నాయి. ఏళ్ల తరబడి సేవలందిస్తున్న తమను చేసి రెగ్యులరైజ్ చేసి, జీవితాల్లో వెలుగులు నింపే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందా? ఈ దసరాకైనా తీపికబురు అందుతుందా? అన్న ఎదురుచూపులు వారిలో నెలకొన్నాయి.

పల్లె పాలనలో కీలక పాత్ర.. భవిష్యత్తుపై ఆందోళన

గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహించే కారోబార్లు స్థానిక పరిపాలనలో తమ వంతు సేవాలాందిస్తున్నారు. గ్రామస్థాయిలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ పంచాయతీ వ్యవస్థకు సహకరిస్తున్నారు. అయినప్పటికీ తమ ఉద్యోగాలకు శాశ్వత భద్రత లేదని, భవిష్యత్తుపై స్పష్టత కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న సిబ్బందికి సేవలను పరిగణలోకి తీసుకుని, వారి అర్హతలు, నియామక నిబంధనలకు అనుగుణంగా న్యాయం చేయాలని కారోబార్లు కోరుతున్నారు.

లి51జీవో నుంచి మినహాయింపు కల్పించేనా.లి

పంచాయతీ కారోబార్ల సమస్యల్లో 51 జీవో అంశం కీలకంగా మారింది. ఈ జీవో నుంచి మినహాయింపు కల్పించి, అర్హులైన కారోబార్లకు బిల్ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించడంతోపాటు పే స్కేల్ వర్తింపజేయాలని వారి సంఘం ప్రతినిధులు మంత్రి సీతక్కను కోరారు. తమ సుదీర్ఘకాలిక సేవలను గుర్తించి న్యాయం చేయాలని వారి నుండి డిమాండ్ వినిపిస్తుంది.

లిసీతక్క వద్ద ఫైలు.. శుభవార్తపై ఆశలు..లి

కారోబార్ల సమస్యపై సంబంధిత ఫైలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించినట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఫైలు ప్రస్తుతం ఏ దశలో ఉందన్న అంశంపై ఆసక్తి నెలకొంది. రెగ్యులరైజేషన్కు సంబంధించి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అని కారోబార్లు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

లిదసరా కానుకగా ఉద్యోగ భద్రత వరించేనా..లి

పండుగల వేళ కుటుంబ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో స్థిరమైన ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనం తమకు ఎంతో అవసరమని కారోబార్లు భావిస్తున్నారు. ఏళ్లుగా గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న తమకు తగిన గుర్తింపు లభించాలని కోరుతున్నారు. దసరా పండుగ వేళ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటే వందలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించే అవకాశం ఉంది. దసరా పండుగ వచ్చే.. కారోబార్లకు శుభవార్త తెచ్చేనా? 51 జీవో నుంచి మినహాయింపు లభిస్తుందా? రెగ్యులరైజేషన్ పై ప్రభుత్వం ముందు అడుగు వేస్తుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పంచాయతీ కారోబార్ల నిరీక్షణ తెరదించి, వారి సమస్యకు న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని కారోబార్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



శ్రీ కొండగట్టు అంజన్న చందన మహోత్సవానికి మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

– కొండగట్టు అంజన్న అర్చకుల ఆశీర్వాదం మంత్రి ఎమ్మెల్యేలకు సన్మానం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 9 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా కొండగట్టులో జరిగే నవంబర్ 16 నుండి 20 వ తేదీ మధ్య జరిగే కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో జరగనున్న చందన మహోత్సవం కార్యక్రమానికి రావాల్సిందిగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆహ్వానించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ కు విచ్చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంత్రి పున్నం ప్రభాకర్ శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆలయ అర్చకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జీడిమెట్ల హెచ్ఎంటీ యూటర్న్ వద్ద రోడ్డు ప్రమాదం..

- డివైడర్‌ను ఢీకొన్న సియాజ్ కారు
- ప్రమాదకరంగా కారు నడపడంతో డ్రైవర్‌కు తలకు తీవ్ర గాయం
- మజార్ ఖాన్‌పై జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే రౌడీషీట్ ఉన్నట్లు సమాచారం



కుత్బుల్లాపూర్, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): నిర్లక్ష్యంగా, ప్రమాదకరంగా వాహనం నడపడం ఓ వ్యక్తిని ప్రమాదంలోకి నెట్టింది. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్ఎంటీ యూటర్న్ సమీపంలో చోటుచేసుకుంది.

పోలీసుల వివరాల ప్రకారం.. మజార్ ఖాన్ అనే వ్యక్తి ఈ నెల 7వ తేదీన (07.11.2026) దుండిగల్ నుంచి బాలానగర్ వైపు సియాజ్ కారులో ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో జీడిమెట్ల ప్రాంతంలోని హెచ్ఎంటీ యూటర్న్ వద్ద కారును నిర్లక్ష్యంగా, ప్రమాదకరంగా నడపడంతో అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మజార్ ఖాన్ తలకు తీవ్ర గాయమైంది.

ఈ ఘటనపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, మజార్ ఖాన్‌పై జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే రౌడీషీట్ ఉన్నట్లు పోలీసుల సమాచారం.

వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి.. నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టకూడదని పోలీసులు సూచిస్తున్నారు.

భిక్కనూర్ ప్రజావాణికి నాలుగు ఫిర్యాదులు

-సంబంధిత శాఖల అధికారులు వినతులను పరిశీలించి పరిష్కరించాలి



భిక్కనూర్, నవంబర్ 9 (విజన్ ఆంధ్ర): భిక్కనూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం నాలుగు ఫిర్యాదులు అందినట్లు ఎంపీఓ రాజ్ కిరణ్ రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

వచ్చిన నాలుగు దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించి రెండు ఫిర్యాదులు, హౌసింగ్ ఏఈకి ఒక దరఖాస్తు, ఎంపీఓకు ఒక దరఖాస్తు అందినట్లు ఆయన వెల్లడించారు.

ప్రజావాణిలో అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు.

అఖిల భారత రైతు సంఘం జాతీయ 36వ మహాసభలు

- 2026 నవంబర్ 15 - 18 తేదీలు, నల్లగొండలో
- కార్మిక - కర్షక ఐక్యతను బలోపేతంచేద్దాం
- నవంబర్ 15న ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయండి.
- దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 9 విజన్ ఆంధ్ర సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం రోజున 2026 నవంబర్ 15 – 18 తేదీలల్లో నల్లగొండలో జరుగు అఖిల భారత రైతు సంఘం జాతీయ 36వ మహాసభలను కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా ఏఐకేఎస్ మన రాష్ట్రంలో తెలంగాణ రైతు సంఘం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ సమరశీల పోరాటాలను నిర్వహిస్తున్నదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల వల్ల దేశంలోని రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పండించిన పంటకు కనీస న్యాయమైన మద్దతు ధర లభించకపోవడం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మోడీ నాయకత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమెరికా తదితర సామ్రాజ్యవాద దేశాల వత్తిడికి తలొగ్గి చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల వ్యవసాయం కుదేలైందని . వ్యవసాయ కార్మికులకు గ్రామీణ ప్రాంతాలలో పనులు దొరకడం లేదని . దీనికితోడు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే చర్యలు కూడా కారణమయ్యాయి. బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల గరిష్ట లాభాలకోసం కార్మిక చట్టాలను రద్దు చేసింది. సమ్మె హక్కును కాలరాసింది. 4 లేబర్ కోడ్స్ అమలుకు ఫైనల్ రూల్స్ని నోటిపై చేసింది. విద్యుత్ వరణ బిల్లు 2025, విత్తన చట్టాన్ని సవరణలకు ప్రతిపాధనలు చేసింది. మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుచేసి వివిజి రామ్జి స్కీం ప్రవేశపెట్టారు. దీనికి బడ్జెట్లో కోతలు దీని వలన దేశంలో అత్యధికంగా ఉన్న ప్రజలకు వ్యతిరేకమైనవే ఈ చర్యలని చేపట్టారు కొద్దిమంది ఆధాని , అంబానీ సంపదను పెంచడానికి పారిశ్రామికవేత్తల కోసమే ఈ విధానాలు తెచ్చారు. సంపద సృష్టికర్తలైన ఉత్పత్తి వర్గాలు, రైతులు, వ్యవసాయ కూలీలను విస్మరిస్తున్నారు.

ఐక్య ఉద్యమాల్లో కీలక భూమికను పోషిస్తున్నాయి. సుదీర్ఘ పోరాటాల చరిత్ర గలిగిన ఏఐకేఎస్ 36వ అఖిల భారత రైతు మహాసభలు తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగ సాయుధ పోరాటాలకు నాయకత్వం వహించిన ఉద్యమాల పురిటి గడ్డ నల్లగొండలో జరగబోతున్నాయని మహాసభల ప్రారంభంరోజు నవంబర్ 15న లక్షలాది మందితో భారీ బహిరంగసభను నిర్వహిస్తమన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణలో నిర్వహిస్తున్న అఖిల మహాసభలు విజయవంతం కావడానికి ఉద్యోగులు, కార్మికవర్గం భాగస్వామ్యం కావాలని పిలుపునిచారు.ఈ కార్యక్రమంలో గోమాస ప్రకాష్ జిల్లా ఉపాధ్యక్షులు, చల్లూరి దేవదాస్ జిల్లా కమిటీ సభ్యులు, అడ్లూరి అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.